Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

## పత్రికాప్రకటన

### ప్రాణం ఎంతో విలువైనది..విద్యుత్ ప్రమాదాలను నివారిద్దాం....ప్రాణాలను రక్షించుకుందాం

**విద్యుత్ భద్రతా వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్**

విశాఖపట్నం:నవంబరు 15:ప్రాణం ఎంతో విలువైనదని విద్యుత్ ప్రమాదాలను నివారించి ప్రాణాలను రక్షించుకుందామని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ పిలుపునిచ్చారు. సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణకు చేపడుతున్న విద్యుత్ భద్రతా వారోత్సవాలను సోమవారం గాజువాక సబ్‌స్టేషన్ ఆవరణలో జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. ఆనంతరం విద్యుత్ భద్రతపై రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆయన విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ప్రాణాలను దేనితోను కొనలేమని వెలకట్టలేమని అన్నారు. విద్యుత్ ప్రమాదాలు నివారణకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. డబ్బుల ఖర్చు ఎక్కువైనా నాన్యమైన విద్యుత్ వైరింగుచేయించుకోవాలని ఆయన సూచించారు. ఇతర ఖర్చులు తగ్గించుకునైనా విద్యుత్ వైరింగు, ఇతర పరికరాలు నాణ్యమైనవి వాడాలని ఆయన కోరారు. విద్యుత్ ప్రమాదాలు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఏపీ ట్రాన్స్‌కో ఆదేశాలమేరకు సంస్థ పరిధిలోని ఐదు ఆపరేషన్ సర్కిళ్ళలో ఈనెల 15 నుంచి 19 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవల్సిన చర్యలపై అవగాహాన కల్పిస్తామని చెప్పారు. కార్పొరేట్ కంపెనీ స్థాయిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను ముద్రించి అన్ని జిల్లాలకు పంపిణిచేశామని చెప్పారు. విద్యుత్ ఉద్యోగుల భద్రతకు సంబంధించి చర్యలను తీసుకోవాలని ఆయన కోరారు.ప్రజలు విద్యుత్ వైర్లుకింద ఎలాంటి నిర్మాణాలుచేపట్టరాదని, పిల్లలను విద్యుత్ ట్రాన్స్ ఫార్మల్లచుట్టు, విద్యుత్ వైర్లకు దగ్గరగా ఆడకుండా చర్యలుతీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉంటే 155333 విద్యుత్ కాల్ సెంటరుకు తెలియజేయాలని కోరారు. విద్యుత్ నేటి సమాజంలో ఎంతో కీలకమైన పాత్రను పోషిస్తుందని విద్యుత్ లేనిదే ఏపనిజరగదని ఆయన అన్నారు. విద్యుత్‌ను సక్రమంగా వినియోగించుకుంటే ఎంతో మేలుచేస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాల్గోన్న ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ హెచ్.వై.దొర విద్యుత్ ప్రమాదాల నివారణకు సూచనలతో రూపొందించిన కరపత్రాలను విడుదలచేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం అవసరమని అన్నారు. కార్యక్రమంలో సీజీఎం బి.రమేష్ ప్రసాద్, ఎస్.ఇ. డి.వి.రమణ మూర్తి, స్థానిక కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, ఎం.డి.రఫీ, జి.అన్వర్‌నాద్, జి.వి.క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam/Rajahmundry/Eluru/
Vizianagaram/Sikakulam

Dy.General Manager-Corporate Communication
APEPDCL::Visakhapatnam

PNo: CCW/APEPDCL/Issued on Date:15-11-10